రాగం: ఆరభి

తాళం: ఆది

అనరాదు వినరాదు అతనిమాయలు నేడు
దినదిన క్రొత్తలాయ ద్రిష్టమిదే మాకు

1. ఆడెడిబాలుల హరి అంగిలి చూపుమని
తోడనే వాండ్లనోర దుమ్ములు చల్లి
ఈడ మాతో జెప్పగాను ఇందరముగూడి పోయి
చూడబోతె పంచదారై చోద్యమాయనమ్మా

2. తీటతీగెలు సొమ్మంటా దేహమునిండా గట్టి
తీటకుగాక బాలులు తెగివాపోగా
పాటించి ఈసుద్ది విని పారితెంచి చూచితేను
కోటికోటి సొమ్ములాయ కొత్తలోయమ్మా

3. కాకిజున్ను జున్నులంటా గంపెడేసి తినిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవగా
ఆకడ శ్రీవేంకటేశుడాబాలుల కంటినీరు
జోకగ ముత్యాలు సేసె జూడగానే నేము